క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్వీ నియోజకవర్గం కార్యదర్శి అందే ఈశ్వర్ ఎమ్మెల్యే కేటీఆర్ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈశ్వర్‌కు కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ..రానున్న రోజుల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయనతోపాటు అందే వంశీ, మునేష్, అక్షిత్, మర్వాడి సతీశ్, అనిల్ పార్టీలో చేరారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు జబ్బర్, బాలయ్య, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

అన్న బాగున్నారా..

- ఎల్లారెడ్డిపేటలో పలువురిని ఆప్యాయంగా పలకరించిన 'బండి'



ఎల్లారెడ్డిపేట: అన్న బాగున్నారా.. అంటూ కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి, బండి సంజయ్ శనివారం మండలకేంద్రంలో పలువురిని పలకరించారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఆయన ఎల్లారెడ్డిపేటకు వచ్చి స్థానికులతో ముచ్చటించారు. శేఖర్ అనే చిన్నారి బండి సంజయ్‌ను తన ఇంటికి తీసుకెళ్లగా వారి తల్లిదండ్రులు ఆనందపడ్డారు. మెస్, హోటళ్లలో స్థానికులతో సంజయ్ ముచ్చటించారు. ఆయనతో జనం సెల్ఫీలు దిగారు. బీజేపీ జిల్లా కార్యదర్శి బుగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, సందుపట్ల లక్ష్మారెడ్డి, సాయిలు, తదితరులున్నారు.

బీజేపీని నమ్మొద్దు

బోయినపల్లి: మతతత్వ శక్తులకు ఓటుతో బుద్ధి చెప్పి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని రత్నంపేట గ్రామంలో శనివారం ఉపాధిహామీ కూలీలతో ఆయన మాట్లాడారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశంలో రైతుల ఉద్యమాన్ని అణచివేసిన బీజేపీని నమ్మవద్దని కోరారు. ఆయన వెంట రామంచ అశోక్, గడ్డి కొమురవ్వ, అరుణ, జ్యోతి, రేణుక తదితరులు ఉన్నారు.

మంత్రులను కలిసిన కృష్ణమూర్తి శర్మ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని తిమ్మాపూర్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ శనివారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి మంత్రులకు వివరించారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



తంగళ్లపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



రుద్రంగిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

- సీఐ సదన్ కుమార్
- కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

తంగళ్లపల్లి: ఇల్లంతకుంటతోపాటు తంగళ్లపల్లి మండల కేంద్రాల్లో కేంద్ర బలగాలు, పోలీసులు రూరల్ సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి ఎస్సై సుధాకర్, ఇల్లంతకుంట ఎస్సై ఎల్.రాజు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ధైర్యంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్, రుద్రంగి పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'వెలిచాల'ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ముస్తాబాద్‌లోని ఓ హోటల్‌లో దోశ వేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న మహేందర్ రెడ్డి



వీర్నపల్లి: బైక్ ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల: సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ వస్త్రవ్యాపారులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. శనివారం సాయంత్రం సమావేశమైన వస్త్రవ్యాపారులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మండల సత్యం, ప్రధాన కార్యదర్శి వెలుండి దేవదాస్, మాజీ అధ్యక్షుల గోవింద్ రవి, దూస భూమయ్య, వస్త్రవ్యాపారులు బూట్ల నవీన్‌కుమార్, మోర రాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లకల్చరల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా జిల్లాలో న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ శాఖ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అడ్వకేట్స్ వేణుగోపాల్, కృష్ణ, నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, వివేక్ గౌడ్, షారుఖ్, భాను, ప్రకాశ్, ప్రశాంత్, నరేశ్, పాల్గొన్నారు.

ముస్తాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. సిరిసిల్ల ప్రాంత రైతులు, నేతన్నలను మోసం చేసిన కేటీఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల కో కన్వీనర్ చక్రధర్‌రెడ్డి, జెడ్పీటీసీ నర్సయ్య, సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిర్యాల్‌కార్ శ్రీనివాస్, శ్రీనివాస్, గజ్జెల పాల్గొన్నారు.

బోయినపల్లి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరుతూ మండలంలోని విలాసాగర్, నీలోజిపల్లి, తడగొండ, బోయినపల్లి, మల్లాపూర్, మాన్వాడలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎంపీపీ వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కనుకయ్య, పశాంత్, బోయిని హరికృష్ణ, ఎండీ. హుస్సేన్, దేవయ్య తదితరులున్నారు.

కోనరావుపేట: మండలంలోని కొలనూర్, మర్తనపేటలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్, సంకినేని నిరంజన్‌రావు, వీరవేణి తిరుపతియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు.

చందుర్తి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ గెలిపించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి కదారి రాములు కోరారు. మల్యాలలో ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు తరఫున సీపీఐ నాయకులు ప్రచారం చేపట్టారు. నాయకులు పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య, పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సాయంత్రం బైక్ ర్యాలీ తీశారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మనోహర్, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, లింగం పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మంది బైక్‌లతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, రాజయ్య, షేక్‌గౌస్, లింగం, సదానందం, శ్రీని వాస్‌రెడ్డి, ఆకుల లత, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచ్ దినకార్, మండల ఉపాధ్యక్షుడు పని శివ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, ఎస్టీసెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలో కాంగ్రెస్ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మల్లారెడ్డిపేట నుంచి మొదలైన ర్యాలీ అన్ని గ్రామాల్లో తిరిగి మండలకేంద్రానికి చేరింది. రాజేందర్‌రావుకు మద్దతుగా ఓటు వేసి గెలిపించాలన్నారు. పార్లమెంట్ కో ఇన్‌చార్జి కొండూరు గాంధీబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్ పాల్గొన్నారు.

పనిచేసే నాయకుడినే ఎన్నుకోవాలి



ప్రచారం చేస్తున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

గంభీరావుపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. మండలంలోని ముస్తఫానగర్‌లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే సత్తా ఉన్న వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రమేశ్, దేవేందర్, మల్లేశం పాల్గొన్నారు.

మద్యం సీజ్



సీజ్‌చేసిన మద్యం చూపుతున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి: అక్రమంగా నిల్వ చేసిన 60 బీరు సీసాలను సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలోని జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లో ఓ హోటల్‌లో తనిఖీలు నిర్వహించగా రూ.9 వేల విలువైన మద్యం పట్టుబడింది. హోటల్ యజమాని సడిమెల ప్రభాకర్ తోపాటు జిల్లెల్ల వైన్‌షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రభాకర్‌ను బైండోవర్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్, కానిస్టేబుల్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తిలో మద్యం దుకాణాలు..

చందుర్తి : మండలంలోని మర్రిగడ్డ, చందుర్తిలోని వైన్స్ షాపులను వేములవాడ ఎక్సైజ్ ఎస్సై రవిరెడ్డి శనివారం సీజ్ చేశారు. ఈనెల 13 సాయంత్రం 6 గంటలలోపు వైన్స్ షాపులను తెరిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. 48 గంటల పాటు వైన్స్ షాపులు మూసి వేసి ఉంటాయని ఎస్సై తెలిపారు.

'బండి'కి మద్దతుగా నాయకుల ప్రచారం



కోనరావుపేట: బైక్‌ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు



ఎల్లారెడ్డిపేట: బీజేపీ నాయకుల ప్రచారం

కోనరావుపేట: మండలంలోని కోనరావుపేట, నాగారం, మల్కపేట గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నరేంద్రమోదీ మళ్లీ ప్రధాని కావాలంటే కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మండలాధ్యక్షుడు గొట్టె రామచంద్రం, బైరగోని సురేశ్ గౌడ్, ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్‌కుమార్, వెలిశాల రవి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ తీశారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో బీజేపీ పట్టణశాఖ అధ్యక్షులు నంది నరేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, కిరణ్, నర్సయ్య, అరుణ్, అంజయ్య, సాయికిరన్, తిరుపతి, శంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక తదితర గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ నర్సింహ చారి, ఎడపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు వన్‌పల్లి, శాంతినగర్, సీతారాం తండా, ఎర్రగడ్డ తండా, అడవి పదిరలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డవేని గోపి, బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బోడ మల్లేశం ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగ్య, బోడ వెంకటేశ్, నాగరాజు, ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా మండలకేంద్రంలో బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బండి సంజయ్‌ను గెలిపించాలని మండలశాఖ అధ్యక్షుడు గంట అశోక్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, జిల్లా అధికా ప్రతినిధులు దేవసాని క్రిష్ణ, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను ఓడించేందుకు ముస్లింలంతా ఏకం కావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఓడించేందకు హిందువులంతా ఏకమై హిందువుల దమ్మేంటో చూపించాలని బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నాయకులతో కలిసి బైక్ ర్యాలీతీశారు. ఎంపీగా బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీనే మళ్లీ ప్రధానిగా దేశ ప్రజలు కోరుకుంటున్నారని, ఆయన గెలుపు తథ్యమన్నారు. ప్రతిఒక్కరూ బీజేపీకి తమ మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి, పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించాలి



ముస్తాబాద్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



రుద్రంగిలో బైక్ ర్యాలీ తీస్తున్న నాయకులు

ముస్తాబాద్: బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు రాచమడుగు సంతోష్‌రావు, నర్సింహారెడ్డి కోరారు. మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు రెండు ఒకటేనన్నారు. సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తారని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారన్నారు. మన డిమాండ్లు ఢిల్లీలో వినిపించే నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వినోద్ కుమార్ అన్నారు. జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు సర్వర్, చెవుల మల్లేశ్, రమేశ్‌రెడ్డి, నల్లనర్సయ్య, మనోహర్, స్వర్ణలత తదితరులున్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, ఆనందం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నన్నే ఎదురు ప్రశ్నిస్తవారా ?

- నడి బజార్‌లో కాంట్రాక్టర్ కొడుకు వీరంగం
- కష్టం డబ్బులు అడిగిందుకు కార్మికుడిపై దాడి



కార్మికునిపై దాడికి పాల్పడుతున్న కాంట్రాక్టర్ కొడుకు

వేములవాడ/వేములవాడరూరల్: ఉపాధి కోసం ఉన్న ఊరు, కుటుంబాలను వదిలి వలస వచ్చిన కార్మికులపై కొంత మంది కాంట్రాక్టర్లు దాడి చేస్తున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. దాడి ఘటనలపై కార్మికులు పోలీసులకు ఫిర్యాదు చేయలేక, ఇక్కడి కార్మిక సంఘాలకు చెప్పుకోలేక, నా అనేవారు లేక కాంట్రాక్టర్ల చేతిలో నలిగిపోతున్నారు. ఇచ్చిన వేతనం తీసుకుని ఎవరికీ ఫిర్యాదు చేయకుండా ఇంటిదారి పడుతున్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డవీధిలో తోటి కార్మికులు, జనం మధ్యన కాంట్రాక్టర్ కొడుకు కార్మికునిపై వీరంగం సృష్టించడం స్థానికులు, కార్మికులను కలవరపెట్టింది. బాధితుల వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా చెప్యాల గ్రామానికి చెందిన కార్మికుడు మొగుళ్ల స్వామి తిప్పాపూర్‌లో గల ఓ కాంట్రాక్టర్ వద్ద 40 రోజులుగా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి అతడి కూతురు బాగాలేదని ఇంటి నుంచి సమాచారం వచ్చింది. దీంతో శనివారం ఉదయం 'సారూ.. నేను ఇంటికి వెళ్తా. కూలీ డబ్బులు ఇవ్వండి సారూ.. అని కాంట్రాక్టర్‌ను అడిగాడు. 'ఇలా పని మధ్యలో వెళ్తే ఎలారా, మరికొన్ని రోజులు చేయాల్సిందే' అని కాంట్రాక్టర్ వాదన పెట్టుకున్నాడు. 'డబ్బు ఇవ్వకున్నా పర్వాలేదు సారూ.. నాకు బిడ్డ ముఖ్యం నేను వెళ్లిపోతా' అంటూ విన్నవించగా.. 'ఎదురు ప్రశ్నిస్తవార'.. అంటూ కోపోద్రిక్తుడైన కాంట్రాక్టర్ కొడుకు ఉప్పుగడ్డ వీధిలో స్థానికులు చూస్తుండగా తోటి కార్మికుల ముందు స్వామిపై దాడికి తెగబడ్డాడు. 'ఏం తప్పు చేసినా సారూ.. నన్ను కొట్టొద్దు సారూ'.. అంటూ ప్రాధేయపడినా కాంట్రాక్టర్ కొడుకు వినిపించుకోలేదు. అక్కడే ఉన్న కార్మికులు ఏమి చేయలేక మౌనంగా ఉండిపోయారు.

తల్లిదండ్రులతో కూడా దెబ్బలు పడలేదు

అనంతరం బాధితుడు స్వామి మాట్లాడుతూ, తన బిడ్డ ఆరోగ్యం బాగా లేదని, ఇంటికెళ్తానని డబ్బు అడిగితే కొట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు రూ.18వేల వరకు డబ్బు రావాలని, ఇవ్వాలని ప్రాధేయపడినా కనికరించలేదని వాపోయాడు. ఇప్పటి వరకు తన తల్లిదండ్రులతో కూడా దెబ్బలు పడలేదని కన్నీరు పెట్టుకున్నాడు.

చర్యలు తీసుకుంటాం

కార్మికుడిపై దాడి ఘటన విషయం తన దృష్టికి వచ్చిందని ఎస్సై అంజయ్య తెలిపారు. కాంట్రాక్టర్‌పై ఇప్పటి వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదు రాగానే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురు నాయకులు



తంగళ్లపల్లి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

తంగళ్లపల్లి : మండలంలోని వేణుగోపాల్‌పూర్ బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బిజిగ అంజయ్యతోపాటు ఆ పార్టీ నాయకులు పలువురు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో అంజయ్యతోపాటు కోమటి రెడ్డి రాజిరెడ్డి, ప్రభు, శ్రీనివాస్, నరసింహా రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, లింగాల భూపతి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, పొన్నం లక్ష్మణ్ గౌడ్, జూపెల్లి రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి కొండూరు గాంధీబాబు కోరారు. మండలంలోని జగదాంబతండాకు చెందిన పలువురు నాయకులు గాంధీబాబు సమక్షంలో పార్టీలో చేరారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ నాగభూషణం, మాజీ ఎంపీపీ అంజిరెడ్డి, నాయకులు విఠల్‌నాయక్, అంజిరెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

యువకుడి మృతికి కారణమైన ఇద్దరు రిమాండ్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామ శివారులోని మానేరు వాగు చెక్ డ్యాంలో చేపలు పట్టేందుకు వెళ్లి ఓ యువకుడి మృతికి కారణమైన ఇద్దరిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సింగారం గ్రామానికి చెందిన ముత్యాల బాలకృష్ణ, గుమ్మడి శంకర్, పూటకుల్ల సుధీర్ కలిసి గురువారం చేపలు పట్టేందుకు మానేరు వాగు చెక్ డ్యాంకు వెళ్లారు. బాలకృష్ణను చెక్ డ్యాంలోకి దించి విద్యుత్ షాకుతో చేపలు పట్టేందుకు ప్రయత్నించారు. బాలకృష్ణ చేపలు పడుతుండగా విద్యుత్ షాక్ గురై మృతిచెందాడు. మృతుడి భార్య కావ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి శంకర్, సుధీర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ చెప్పారు. సిరిసిల్ల కోర్టు న్యాయమూర్తి ఇద్దరికి జ్యుడిషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు తరలించిటనట్లు సీఐ పేర్కొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

ముస్తాబాద్: మత్తు పదార్థాలకు అలవాటు పడి గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. మండలకేంద్రంలో ద్విచక్రవాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను శనివారం పోలీసులు తనిఖీలు చేశారు. ద్విచక్రవాహంలోని 20 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ చేయగా, కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన కట్కూరి కుమార్ (22), మంద వినయ్ (21)గా గుర్తించారు. వినయ్ కుటుంబం పదేళ్ల క్రితమే ముస్తాబాద్ మండలం మోహినికుంట నుంచి మాచారెడ్డికి వలస వెళ్లింది. అక్కడ గంజాయికి అలవాటు పడ్డ కట్కూరి కుమార్, మంద వినయ్ ముస్తాబాద్‌లో పరిచయాలు పెంచుకొని గంజాయి రవాణా చేశారు. పోలీసులు పక్కా సమాచారం మేరకు ఇద్దరు యువకులను అరెస్టుచేసి బైక్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టామని ఎస్సై పేర్కొన్నారు.

నిబంధనలు పాటించాలి

వీర్నపల్లి: ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని ఎస్సై రమేశ్ తెలిపారు. శనివారం మండలకేంద్రంతో పాటు గర్జనపల్లి, వన్‌పల్లి, గ్రామాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. ఏ ఎస్సై రాజిరెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: తిమ్మాపూర్, గుండారంలో ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. పోలీంగ్ స్టేషన్ దగ్గర గుమిగూడ వద్దన్నారు. ఓటుహక్కు వినియోగించుకున్న వారు స్టేషన్ వద్ద తిరుగకూడదని, పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లవద్దని ఎస్సై సూచించారు.

వృద్ధురాలి ఆత్మహత్య

కోనరావుపేట: తన కుమారుడు బాగోగులు పట్టించుకోకపోవడ లేదని మనస్తాపానికి గురైన ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన వంగాల మణెవ్వ (82) కు కుమారుడు వెంకటేశ్, కూతురు భూలక్ష్మి ఉన్నారు. భర్త మురారి కొన్నేళ్ల క్రితం మృతిచెందగా కుమారుడు వెంకటస్వామి వేములవాడలో ఉంటున్నాడు. మణెవ్వ ఒక్కతే బావుసాయిపేటలో ఉంటుంది. కొన్ని రోజులుగా ఆమె బాగోగులను కుమారుడు పట్టించుకోవడం లేదు. దీంతో మనస్తాపానికి గురై శని వారం ఉదయం ఇంట్లో ఉరేసుకుంది. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్‌పై దాడి

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ గడ్డం హన్మాండ్లుపై దాడి సంఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మారుతి తెలిపారు. శనివారం వేములవాడ రూరల్ మండలం వట్టెంలలో అదే గ్రామానికి చెందిన చెక్కిళ్ల పర్శరాములు అనే వ్యక్తి దాడికి పాల్పడినట్లు తెలిపారు. డబ్బుల విషయంలో పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని ఈ దాడికి పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు.

బీజేపీలో చేరిక

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్లకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేశ్ ఆదివారం కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

సిరిసిల్ల: పట్టణ శివారులోని రగుడులో శనివారం ఏశ దేవరాజుగౌడ్ (58) తాటి చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. దేవరాజుగౌడ్ రోజులాగే కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా కిందపడ్డాడు. తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.